# ఆత్మ సంతోషమే ఆశీస్సులు

గత జన్మల వివిధ కర్మ శేషాలను అనుభవించుటకు ఆత్మ తిరిగి మానవ జన్మ ధరిస్తుంది. ప్రతీ మనిషికి ఆలోచనలతో జీవన విధానం ఏర్పడును. మనిషి తనదైన ఆలోచనలు అతని హృదయంలో ప్రారంభమవుతాయి. మంచి ఆలోచనలు చెడు ఆలోచన వివిధ సంకల్పాలు మానవ జీవనంలో అత్యంత సహజం. మనిషిలోపలి ఆలోచనలను ఆ భగవంతుడు చూస్తాడు. మనిషిపైకి ఎన్ని మాటలు చెప్పినా, ఎన్ని నటనలు చేసినా వాటిని ఆ భగవంతుడు చూడడు. ఆయన చూచేది మనిషి ఆంతర్యంలోని వివిధ ఆలోచనలతో కూడిన 'మనసు'ని మాత్రమే. ఈ మనసు ప్రేమతత్వం, నిష్కల్మషమైన యెడల ఆ భగవంతుడు ఆశీర్వదిస్తాడు. అలా కాకుండా కాఠిణ్యం, మోసం, దగా లాంటి కల్మషపూరితమైన యెడల అట్టి వారిని వారిరి కష్ట సమయాలలో రక్షించడు మరియు శపిస్తుండాడు. ఈ విధమైన శాపగ్రస్తులు చూస్తూండగానే ఈ భూమిపై భయంకరమైన కర్మ జీవితాలను పొందుచున్నారు. కాలగమనంలో ఆ తదుపరి ఎవరు వీరిని రక్షించలేరు.

భగవత్‌శక్తి అనేది ఒకటున్నది. మనం చేసే చెడు పనులను ఆ శక్తి గమనిస్తుంది. అదే మనపై కన్నెర్ర చేసుఁందనే ఆలోచన లేనివారు వివిధ మోసపూరిత, దుర్మార్గ చర్యలను చేపడుతుంటారు. వీరు చేస్తున్న చెడ్డ పనుల ఫలితాలు వీరికి మాత్రమే పరిమితం కావు. అవి వీరి తదుపరి ఏడు తరాల వారిని పట్టి పీడిస్తాయి.

భగవంతుడు ప్రేమస్వరూపుడు. ఆయన మెచ్చేది మనిషిలోని ప్రేమ తత్త్వం. ఆయన ఆశీర్వదించేది ప్రేమతత్త్వం. మనసు మంచిదైతే జీవితమూ మంచిదవుతుంది. మనిషి ఏ జాతికి చెందినా ఏ మతానికి చెందిన ఈ సిద్ధాంతం వర్తిస్తుంది.

**- పి. గిరిరాజు సిద్ధాంతి**

Click here to get your free novaPDF Lite registration key